## చొప్పదండి ఎమ్మెల్యేకు నిరసన సెగ

గంగాధర, మార్చి 9: చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు నిరసన సెగ తగిలింది. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం కురిక్యాలలో ఆదివా రం బస్సు సర్వీసును ప్రారంభించి, గర్శకుర్తి వరకు ప్రయాణించారు. గ్రా మంలో మాట్లాడి వెళ్తుండగా, స్థానికు లు ఎమ్మెల్యేపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్నికల సమయంలో గర్శకుర్తిని మండల కేంద్రంగా ఏర్పాటు చేస్తామ ని హామీ ఇచ్చారని, ఎప్పుడు ఏర్పాటు చేస్తారో చెప్పాలని నిలదీశారు. సాగునీరందక పంటలు ఎండిపోతున్నా పట్టించుకోవ డంలేదని, రైతు భరోసా ఇ వ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు.

## సైలోబంకర్ కాలుష్యంతో మరొకరు మృతి

సత్తుపల్లి టౌన్, మార్చి 9: సైలో బంకర్ కాలుష్యం కారణంగా ఆది వారం మరొకరు మృతిచెందారు. దీంతో కాలు ష్యం కారణంగా జరిగిన మరణాలు మూడుకు చేరుకున్నాయి. ఖమ్మం జిల్లా సింగరేణి సత్తుపల్లి జేవీ ఆర్-1, 2, కిష్టా రం ఉపరితల గనుల్లో ఉత్పత్తి అయిన బొగ్గును బెల్టు ద్వారా కిష్టారం సమీపంలోని సైలో బంకర్‌కు తరలిస్తుంటారు. ఆ బొగ్గును రైలు వ్యాగన్లలోకి ఈ సైలో బంకర్ నింపు తుంది. ఇలా నింపే క్రమంలో భారీగా వెలువడుతున్న బొగ్గుపొడి అక్కడికి 90 మీటర్ల సమీపంలోనే ఉన్న అంబేద్కర్ నగర్ కాలనీపై పడుతున్నాయి. దీంతో అదే కాలనీకి చెందిన బుర్ర తుకారాం (36) ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్ బారినప డ్డాడు. ఈ సైలోబంకర్ కాలుష్యంతో తనకు ప్రాణహాని ఉం దంటూ జనవరి 17న సెల్ఫీ వీడియోలో ఆవేదన వ్యక్తం చేస్తూ అతడు బలవన్మరణానికి పాల్ప డ్డాడు. సైలోబంకర్‌ను తరలించాలని లేదంటే పునరావాసం కల్పించడంగానీ చేయాలంటూ కాలనీవాసులు నెల రోజులుగా రిలే దీక్షలు చేస్తున్నారు. అయినా, అటు సింగరేణి గానీ, ఇటు ప్రభుత్వంగానీ స్పందించలేదు. అదే కాలనీకి చెందిన పిల్లి లక్ష్మీనారాయణ (47) శుక్రవారం ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్ష న్‌తో మృత్యువాత పడ్డాడు. అతడు మరణించి రెండు రోజులు కూడా గడవ కముందే అదే ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్, క్యాన్సర్ వ్యాధితో రామాల బుజ్జిబాబు (39) ఆదివారం మృతిచెందాడు.

# ప్రతిపక్షంపై కక్ష.. విద్యార్థులపై వివక్ష!

- ఇంటిగ్రేటెడ్ గురుకులాల కేటాయింపులో రేవంత్ మెలిక
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాలపై చిన్నచూపు
- 55 గురుకులాల్లో రెండు మాత్రమే కేటాయింపు
- కాంగ్రెస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు 90%నిధులు
- అధికారులతో ముఖ్యమంత్రి జీవో ఇప్పించారని భట్టి వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేయతలపెట్టిన 55 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాలయాల్లో సీఎం రేవంత్‌రెడ్డి అనుసరిస్తున్న వైఖరిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీటిలో 50 గురుకులాలు కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాలకు కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు చెందిన అసెంబ్లీ నియోజకవర్గాలకు గురుకులాలు కేటాయించకపోవడంపై ప్రజలు, ప్రతిపక్షనేతలు మండిపడుతున్నారు. బీఆర్ఎస్‌కు ప్రస్తుతం 28 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలున్నారు. వాటిలో ఆసిఫాబాద్, మేడ్చల్ నియోజకవర్గాలకు మాత్రమే గురుకులాలు కేటాయించారు. ఎంఐఎం, సీపీఐ, బీజేపీ ఎమ్మెల్యేలున్న నియోజకవర్గాలకు ఒక్కొక్కటి చొప్పున మూడు కేటాయించారు. ఈ మేరకు విద్యాశాఖ ఉత్తర్వులు వెలువరించింది. ఒక్కో గురుకులానికి రూ.200 కోట్ల చొప్పున మొత్తం 11,000 కోట్లు విడుదల చేసినట్టు పేర్కొంది. మరోవైపు మినిస్టర్ క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క వివరాలు వెల్లడించారు.

### సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం: భట్టివిక్రమార్క

రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విద్యను అందించడం కోసం ఇంటిగ్రేటెడ్ గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క తెలిపారు. ఒక్కో గురుకుల విద్యాలయం సుమారు 20 నుంచి 25 ఎకరాల స్థలంలో ఉంటుందని చెప్పారు. విద్యాశాఖ విడుదల చేసిన జీవోపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు.

### మేం ప్రజలు కాదా.. మా పిల్లలు చదవద్దా!

ఎన్నికల సమయంలో అన్ని నియోజకవర్గాలలో తిరిగి ఓట్లు అడిగిన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు అన్ని నియోజకవర్గాలను సమానంగా ఎందుకు చూడడంలేదని పలు ప్రజా సంఘాల నేతలు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేల నియోజకవర్గాలలోనే గురుకుల విద్యాలయాలు ఏర్పాటు చేస్తే మిగిలిన ప్రాంతాలు, అక్కడి పిల్లల పరిస్థితి ఏంటని నిలదీస్తున్నారు.

# 'ఇందిరమ్మ'లో ఎమ్మెల్యేల మాట వినాలి!

- ఇండ్ల కేటాయింపులో అభిప్రాయాలను పరిగణించాలి
- కలెక్టర్లతో సమీక్షలో మంత్రి పొంగులేటి ఆదేశాలు

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్‌శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. ఆదివారం ఆయన తన నివాసంలో మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఎంపికలో అలసత్వం వహించొద్దని సూచించారు. పూర్తయిన డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులకు కేటాయించాలని ఆదేశించారు.

### రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికే పోస్టులు

రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికే ప్రభుత్వం కొత్తగా పోస్టులు మంజూరు చేసినట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వీ లచ్చిరెడ్డి నేతృత్వంలో రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలు మంత్రిని కలిశారు. 10,954 జీపీవో, కొత్త డివిజన్లు, మండలాలకు 361 పోస్టులు, 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులకు క్యాబినెట్ ఆమోదం తెలిపినందుకు మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రెవెన్యూ ఉద్యోగులు కష్టపడి పని చేసి ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారానికి త్వరలోనే భూభారతి చట్టాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్టు చెప్పారు.

# ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ పేరు

### పద్మశాలి సంఘం మహాసభల్లో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన

సుల్తాన్‌బజార్, మార్చి 9: ఆసిఫాబాద్‌లో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీకి ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ పేరు పెడతామని సీఎం రేవంత్ తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరిగిన అఖిలభారత పద్మశాలి సంఘం మహాసభలలో పాల్గొన్న రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ పద్మశాలీలు ఆత్మగౌరవానికి, త్యాగానికి మారుపేరు అని కొనియాడారు. అందుకు కొండా లక్ష్మణ్ బాపూ జీ నిదర్శనమని చెప్పారు. కులగణన సర్వేలో తప్పులుంటే చెప్పాలని ప్రతిపక్షాలకు సూచించారు. తమ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు. రైతులు, నేత కార్మికులు తమకు రెండు కండ్ల లాంటి వాళ్లను చెప్పారు. మహిళలకు రెండు చీరల చొప్పున పంపిణీ చేస్తామని, సంబంధించిన ఆర్డర్లను నేతన్నలకు ఇస్తామని తెలిపారు. రూ.600 కోట్ల బడ్జెట్ కేటాయించినట్టు వెల్లడించారు. మహారాష్ట్రలోని సోలాపూర్‌లో నిర్మిస్తున్న మార్కండేయస్వామి ఆలయానికి తెలంగాణ ప్రభుత్వం తరపున రూ. కోటి విరాళం అందజేస్తామని హామీ ఇచ్చారు. సీఎం రేవంత్‌కు సంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగట్ల స్వామి, కార్యదర్శి గడ్డం జగన్నాథం, సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కమర్థపు మురళి తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సీఎం

## ఫుడ్‌పాయిజన్‌తో 70 మందికి అస్వస్థత

- చపాతీలు తినడంతో విద్యార్థినులకు అనారోగ్యం
- పెద్దఅంబర్‌పేట పరిధిలోని కార్పొరేట్ కాలేజీలో ఘటన

పెద్దఅంబర్‌పేట, మార్చి 9 : పెద్ద అంబర్‌పేట పరిధిలోని ఓ ఐఐటీ క్యాంపస్‌లో 70 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఎప్పటిలాగే ఆదివారం ఉదయం వారు అల్పాహారంలో చపాతీ, ఆలుకుర్మా తీసుకున్నారు. రెండు గంటల తర్వాత 70 మందికిపైగా విద్యార్థినులు వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పితో ఇబ్బందిపడ్డారు. దీంతో వైద్యులను క్యాంపస్‌కు రప్పించి చికిత్స అందించారు. తీవ్ర అస్వస్థతకు గురైన విద్యార్థినులను హయత్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని క్యాంపస్ ప్రతినిధులు చెబుతున్నారు. పిల్లలకు ఫుడ్ పాయిజన్ జరిగినా తమను కాలేజీ లోపలికి అనుమతించడం లేదని పలువురు తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. హయత్‌నగర్ సీఐ నాగరాజు గౌడ్ క్యాంపస్‌కు చేరుకుని విద్యార్థినులను విచారించారు. తుర్కయాంజాల్ పరిధిలోని క్యాంపస్‌లోనూ శనివారం రాత్రి పలువురు విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కాగా.. వారిని దవాఖానకు తరలించినట్టు తెలుస్తున్నది.

## హోంగార్డుల రేషన్‌కార్డులు తొలగింపు?

- ప్రభుత్వ తీరుపై అనుమానాలు
- ఇప్పటికే కారుణ్య నియామకాల నిలిపివేత
- ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నా నమ్మని వైనం
- నయవంచన చేస్తున్నారని హోంగార్డుల ఆవేదన

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): హోంగార్డుల రేషన్‌కార్డులపై కాంగ్రెస్ సర్కారు కన్ను పడిందా? వాటిని ఎత్తివేసేందుకు ప్రభుత్వం కుయుక్తులు పన్నుతున్నదా? ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ పేరుతో ఆ కార్యక్రమాన్ని ఇప్పటికే మొదలుపెట్టిందా? అంటే అవుననే అంటున్నారు హోంగార్డులు. గత ప్రభుత్వాలు తమ పరిస్థితిని అర్థం చేసుకొని దయతో ఇచ్చిన రేషన్‌కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం తొలగిస్తే.. ఎన్నో ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కారుణ్య నియామకాలు చేపట్టి, ఇతర ఆరోగ్య వసతులు కల్పించి హోంగార్డులను ఆదుకుంటామని ఎన్నికల వేళ చెప్పిన కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చాక ఏడాది తిరగకుండానే కారుణ్య నియామకాలు చేపట్టేది లేదంటూ రహస్యంగా ఉత్తర్వులు ఇవ్వడం, 21 రోజులు విధులకు గైర్హాజరైతే సస్పెండ్ చేయడాన్ని మరువక ముందే మరో పిడుగు నెత్తి మీద వేస్తున్నారని హోంగార్డులు వాపోతున్నారు.

### తాజాగా ఇందిరమ్మ ఇండ్ల పేరుతో..

ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని ప్రభుత్వం చెప్పడంతో ఆర్థిక పరిస్థితి బాగాలేని వేలాది మంది హోంగార్డులు దరఖాస్తు చేసుకున్నారు. ఆ దరఖాస్తులను ప్రత్యేకంగా వెరిఫికేషన్ చేసేందుకు ఇటీవల ప్రభుత్వం ఓ సర్క్యూలర్‌ను జారీచేసింది. కొత్తగా రిక్రూట్ అయిన కానిస్టేబుళ్లు, హోంగార్డుల ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను ఆధార్‌తో వెరిఫై చేసి, డేటాబేస్‌లో భద్రపరిచేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు తెలిపారు. జిల్లా, మున్సిపాలిటీ, గ్రామం/వార్డు, పేరు, ఆధార్, కులం, మొబైల్ నంబర్ ఫార్మాట్‌లో వివరాలు పంపాలని కోరారు. దీంతో డీజీపీ కార్యాలయం అన్ని జిల్లాల యూనిట్ ఆఫీసర్లకు ఆ సర్క్యూలర్‌ను పంపింది. దీనిపై హోంగార్డులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే అదునుగా హోంగార్డుల రేషన్‌కార్డు వివరాలు సేకరించి.. వాటిని ఎత్తివేసే కుట్ర చేస్తారేమోనని ఆందోళనలో హోంగార్డులు ఉన్నారు. రేషన్‌కార్డులు యథాతథంగా ఉంచుతామని ప్రభుత్వం హామీ ఇవ్వాలని హోంగార్డులు కోరుతున్నారు. ఇచ్చిన మాట ప్రకారం హోంగార్డులకూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని వేడుకుంటున్నారు.

- వైభవంగా దివ్యవిమాన రథోత్సవం

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామివారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం కల్యాణ లక్ష్మీనరసింహస్వామి దివ్య విమానరథంలో భక్తులకు దర్శనమిచ్చారు. విష్ణుమూర్తి అలంకారంలో గరుత్మంతుడిపై దేవేరి మహాలక్ష్మీ సమేతంగా ఆలయ తిరువీధుల్లో ఊరేగారు. కలెక్టర్ హనుమంతరావు, ఆలయ అనువంశిక ధర్మకర్త నరసింహమూర్తి, ఈవో భాస్కర్‌రావు, డీఈవో భాస్కర్‌శర్మ, ప్రధానార్చకులు నల్లన్‌భీఘశ్ లక్ష్మీనరసింహాచార్యులు, కాండూరి వేంకటాచార్యులు పాల్గొన్నారు. - యాదగిరిగుట్ట

## టీఎన్జీవో కోశాధికారి శ్రీనివాసరావు మృతి

- అనారోగ్యంతో మరణించిన ఉద్యమ నేత

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ): టీఎన్జీవో కోశాధికారి, ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న రామినేని శ్రీనివాసరావు (60) అలియాస్ బొట్టు శ్రీను, అలియాస్ తెలంగాణ శ్రీను ఆదివారం మృతిచెందారు. గతంలో బ్రెయిన్ స్ట్రోక్‌కు గురవడంతో కంచన్‌బాగ్‌లోని అపోలో హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆయన కొన్నాళ్లు కోమాలోకి వెళ్లారు. కాగా ఆదివారం చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చురుకైన పాత్ర పోషించారు. టీఎన్జీవో యూనియన్‌లో చాలామంది అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మారినా ఆయన మాత్రం కోశాధికారిగా సేవలందిస్తూనే ఉన్నారు. ఎప్పుడూ ముఖంపై బొట్టుతో కనిపించే ఆయనను తోటి ఉద్యోగులు బొట్టు శీనన్న అని ప్రేమగా పిలుచుకునేవారు. రామినేని శ్రీనివాస్‌రావు అకాలమరణం పట్ల పలువురు ఉద్యోగ సంఘాల నేతలు, మాజీ నేతలు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. సంతాపం తెలిపిన వారిలో శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ హుస్సేనీ, సహ అధ్యక్షుడు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణగౌడ్, టీజీవో అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, సహ అధ్యక్షుడు బీ శ్యామ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కురాడి శ్రీనివాస్, నాలుగో తరగతి ఉద్యోగ సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, కొండూరు గంగాధర్, మామిడి ప్రభాకర్, క్రాంతికిరణ్, చక్రధర్, ఈ కిరణ్‌రెడ్డి, టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు, బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ జీ దేవీప్రసాదరావు, టీజీపీఎస్సీ మాజీ సభ్యుడు కారం రవీందర్‌రెడ్డి, కే శ్రీకాంత్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

## శ్రీనివాస్ సేవలు చిరస్మరణీయం : కేసీఆర్

హైదరాబాద్, మార్చి9 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఉద్యమకారుడిగా, టీఎన్జీవో స్టేట్ ట్రెజరరీగా, ప్రభుత్వ ఆబ్కారీ శాఖలో సూపరింటెండెంట్‌గా రామినేని శ్రీనివాస్ అందించిన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొనియాడారు. రామినేని మృతి పట్ల ఆదివారం ఒక ప్రకటనలో తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో ఉద్యోగ సంఘాల నేతగా ఎంతో కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. శ్రీనివాస్ మృతి విచారకరమని.. శోకతప్తులైన ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీనివాస్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రార్థించారు.

## తెలంగాణకు తీరని లోటు

### మాజీ మంత్రి హరీశ్‌రావు

కొన్నిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో పోరాడిన ఉద్యమసహచరుడు, తెలంగాణ ఎన్జీవో రాష్ట్ర కోశాధికారి, ఆబ్కారీ శాఖలో సూపరింటెండెంట్‌గా పనిచేసిన రామినేని శ్రీనివాసరావు మరణం తెలంగాణకు తీరనిలోటని మాజీ మంత్రి హరీశ్‌రావు వాపోయారు. తెలంగాణ సాధన ఉద్యమంలో ఆయన చేసిన పోరాటం అనిర్వచనీయమని కొనియాడారు. ఆయన మృతి ఉద్యోగ సంఘాలకే కాదు.. తెలంగాణకు తీరనిలోటని, మంచి ఉద్యమ సహచరుడిని కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉద్యమ సహచరుడిని కోల్పోవడం బాధాకరం

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

శ్రీనివాసరావు మృతిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఒక ప్రకటనలో తీవ్ర సంతాపం ప్రకటించారు. ఉద్యమ కాలంలో శ్రీనివాసరావుతో కలిసి పనిచేసిన జ్ఞాపకాలతో పాటు, తెలంగాణ ఉద్యమానికి ఆయన చేసిన సేవలను కేటీఆర్ స్మరించుకున్నారు. ఉద్యమ సహచరుడిని కోల్పోవడం బాధాకరమని వాపోయారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శ్రీనివాస్‌రావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## నేటితో ఎమ్మెల్సీ నామినేషన్ల గడువు ముగింపు

హైదరాబాద్, మార్చి 9 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో జరుగనున్న ఐదు ఎమ్మెల్సీ కోటా ఎమ్మెల్సీ స్థానాలకు నామినేషన్ల దాఖలు గడువు నేటితో ముగియనున్నది. రేపు నామినేషన్ల పరిశీలన, 13న ఉపసంహరణకు అవకాశం కల్పించారు. 20న ఎన్నికలు నిర్వహించి, అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నెల 29తో ఐదుగురు ఎమ్మెల్సీల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఎన్నికలు అనివార్యమయ్యాయి.



# రేవంత్ ఖేల్ ఖతం!

> మొదటిపేజీ తరువాయి...

మీనాక్షి నటరాజన్‌తో రేవంత్ దాదాపు గంట పాటు చర్చించి ఆమెను ఒప్పించేందుకు ప్రయత్నించినా, చివరికి ఢిల్లీకి వెళ్లి పైరవీ చేసినా పట్టించుకోకుండా హైకమాండ్ అన్నీతానై ఎమ్మెల్సీ అభ్యర్థులను ఎంపిక చేసి ఆదివారం ప్రకటించింది. అద్దంకి దయాకర్‌తో పాటు రేవంత్ సూచించని విజయశాంతి, శంకర్‌నాయక్ పేర్లను ఖరారు చేసింది. వీరిలో 15 నెలలుగా అసలు రేవంత్‌రెడ్డిని కలవను కూడా కలవని విజయశాంతి పేరు ఉండడం గమనార్హం. పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించినట్టు ఏఐసీసీ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ప్రకటించారు. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆమోదంతో ముగ్గురు అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తున్నట్టు పేర్కొన్నారు. వీరు సోమవారం ఉమ్మడిగా నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఇటీవలే ఒక సీనియర్ కాంగ్రెస్ నేత ఇంటికి వెళ్లిన రేవంత్‌రెడ్డి, అధిష్ఠానం తనను ఏమీ చెయ్యనివ్వటం లేదని, అన్ని నిర్ణయాలూ హైకమాండే తీసుకుంటున్నదని, సీనియర్ ఐఏఎస్ అధికారుల పోస్టింగులను కూడా అక్కడే నిర్ణయిస్తున్నారని మొరపెట్టుకున్న 72 గంటల్లోనే పార్టీ అధిష్ఠానం అంతకంటే బలమైన నిర్ణయంతో ఎమ్మెల్సీల అభ్యర్థులను ప్రకటించటం రాష్ట్ర రాజకీయాల్లో సంచలనమైంది. దీంతో ఇక ఆడింది ఆటగా సాగదని రేవంత్‌కు పార్టీ అధిష్ఠానం బలమైన సంకేతాలు ఇచ్చినట్టయిందని గాంధీ భవన్ వర్గాల్లో చర్చనడుస్తున్నది.

### వేం కోసం ఏం చేసినా..!

ఓసీ కోటాలో తనకు అత్యంత సన్నిహితుడు వేం నరేందర్‌రెడ్డి టికెట్ ఇప్పించుకొనేందుకు రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులను అణగదొక్కారన్న చర్చ గాంధీ భవన్ వర్గాల్లో నడుస్తున్నది. సిట్టింగ్ ఎమ్మెల్సీ, పార్టీ సీనియర్ నేత జీవన్‌రెడ్డిని, మరో సీనియర్ నేత జగ్గారెడ్డిని పక్కన పెట్టి, వేంకు టికెట్ కోసం విశ్వప్రయత్నాలు చేసినట్టు తెలిసింది. నరేందర్‌రెడ్డి పేరును జాబితాలో తెచ్చేందుకు రేవంత్ వ్యూహాత్మకంగా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తన ప్రతిపాదనను ఒక కీలక మంత్రి వ్యతిరేకించే అవకాశం ఉన్నదని ముందే పసిగట్టి లాబీయింగ్ చేసినట్టు పార్టీ శ్రేణుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ముందుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి ఆయనను ఒప్పించినట్టు తెలిసింది. తర్వాత టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్‌పై ఒత్తిడి తెచ్చి వేం పేరును ప్రతిపాదించినట్టు సమాచారం. నలుగురు సభ్యులున్న ఎంపిక కమిటీలో ముగ్గురు సభ్యులు వేంకు అనుకూలంగా ఉండటంతో నాలుగో సభ్యుడిగా ఉన్న కీలక మంత్రి ఒకరు ఇదంతా చూస్తూ మౌనంగా ఉన్నారని సమాచారం. మంత్రి పొంగులేటి సిఫారసు మేరకు ఎస్టీ కోటా కింద ఖమ్మం జిల్లాకు చెందిన విజయాభాయికి సీటు ఇప్పించాలని ప్రయత్నించినట్టు తెలిసింది. రేవంత్‌రెడ్డి పట్టుబట్టి టీపీసీసీ మీద ఒత్తిడి చేసి వేం నరేందర్‌రెడ్డి, విజయాభాయి పేర్లతో పాటు అద్దంకి దయాకర్ పేరును అధిష్ఠానికి పంపగా వారిలో ఇద్దరిని పక్కన పెట్టి అద్దంకికి అవకాశం ఇచ్చినట్టు తెలిసింది. గతంలో ఇచ్చిన హామీ మేరకు విజయశాంతి పేరును అధిష్ఠానం ఎంపిక చేసినట్టు ప్రచారం జరుగుతున్నది. శంకర్‌నాయక్ కోసం పార్టీ సీనియర్ నాయకుడు జానారెడ్డి ఏకంగా అధిష్ఠానం వద్దే చక్రం తిప్పినట్టు చర్చ నడుస్తున్నది.

### గడ్డుకాలం మొదలైనట్టే!

సీనియర్లను పట్టించుకోకుండా వలస వాదులకే రేవంత్ ప్రాముఖ్యత ఇస్తున్నారని అసలు కాంగ్రెస్ నేతలు పదేపదే అధిష్ఠానానికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రేవంత్‌కు అత్యంత సన్నిహితులుగా ముద్రపడిన కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్‌మున్షీని తెలంగాణ బాధ్యతల నుంచి హైకమాండ్ తప్పించినట్టు స్పష్టమవుతున్నది. ఆమెకు బదులు రాహుల్‌గాంధీ సొంత టీం సభ్యురాలు మీనాక్షి నటరాజన్‌ను రాష్ట్ర ఇన్‌చార్జిగా నియమించారు. మీనాక్షి రావటంతోనే తెలంగాణ కాంగ్రెస్‌లో రేవంత్‌రెడ్డి గుత్తాధిపత్యానికి కాలం చెల్లిందనే వాదనలు వినిపించాయి. మీనాక్షి రాక రేవంత్ మార్పునకు తొలిమెట్టు అని కూడా పార్టీ శ్రేణుల్లో ప్రచారమైంది. ఈ చర్చ సాగుతుండగానే తాజాగా ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక వ్యవహారాన్ని పూర్తిగా తమ చేతుల్లోకి తీసుకోవడం, రేవంత్ ప్రతిపాదించిన అభ్యర్థుల పేర్లను పక్కనపెట్టి, రేవంత్‌ను ఢిల్లీకి రాకుండా నిరోధించడం, అధిష్ఠానం అనుకున్న వాళ్లకే టికెట్లు ఇవ్వడం చకచకా జరిగిపోయాయి. అధిష్ఠానం ప్రకటించిన అభ్యర్థుల్లో రేవంత్ మనిషి ఒక్కరైనా లేకపోవడం గమనార్హం. నిజానికి విజయశాంతి పేరు ఎప్పుడూ తెర మీదికి రాలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలిరోజుల్లో మాత్రమే ఆమె మర్యాదపూర్వకంగా సీఎంను కలిశారు. మళ్లీ ఎప్పుడూ ఆమె ఆయన ముఖం చూడలేదు. కానీ అనుహ్యంగా ఆమె పేరు తెరపైకి వచ్చింది. మూడు రోజుల కిందటే ఢిల్లీకి వెళ్లిన విజయశాంతి అక్కడ మంత్రాంగం చేసి టికెట్ తెచ్చుకున్నారనే ప్రచారం జరుగుతున్నది. బీజేపీ సీనియర్ నేతగా ఉన్న ఆమె, అసెంబ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చారు. ఆమె పార్టీలో చేరినప్పుడే ఎమ్మెల్సీ పదవి హామీ తీసుకున్నారని, అదే విషయం ఏఐసీసీకి గుర్తు చేసి టికెట్ సాధించారని ఆమె సన్నిహితులు చెప్తున్నారు. ప్రకటన వచ్చే వరకు శంకర్‌నాయక్ కూడా రేసులో లేరు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జానారెడ్డి నేరుగా అధిష్ఠానంతో మాట్లాడి శంకర్ నాయక్‌కు టిక